# కుంభరాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## జనవరి 21-ఫిబ్రవరి 19 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** మాసం ప్రారంభంలో ఆర్థిక ప్రోత్సాహం ఉంటుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్ట్లు లాభిస్తాయి. ఉద్యోగంలో అధిక శ్రమ అబద్ధాలు చెప్పి పని తప్పించుకునే వారి వలన ఇబ్బందులు సంభవం. విశ్రాంతికి సమయం ఉండదు. మీ నైపుణ్యాన్ని అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొనడానికి శారీరకంగా మానసికంగా శ్రమిస్తారు. ప్రయాణాలు ఎప్పుడు చేయాలో నిర్ణయించుకుంటారు. ఈ ప్రయాణాలు, చర్చలు ముఖ్యమైనవి ప్రభుత్వ పరమైన ఉత్తర్వులు అనుకూలంగా వస్తాయి. వెన్నునొప్పి, కీళ్ళ నొప్పి ఇబ్బంది కలిగించవచ్చు. సమయానికి అహారం నిద్ర అవసరమని గ్రహిస్తారు. కాని ఆచరణలో పెట్టరు. గడియారంతో పాటు పరుగెడతారు. అనుకున్న పురోగతిలో కొంత సాధిస్తారు. స్వచ్ఛమైన అష్టముఖి రుద్రాక్ష ధరించండి.

**2013 : ఫిబ్రవరి : –** శుభకార్యాల చర్చలలో ఫలప్రదమగుతారు. మంచి అవకాశాలు వచ్చినా సంతృప్తి పడని వాళ్ళతో మీకు ఇబ్బందులు వస్తాయి. స్వంత వాళ్ళుగా భావించిన వ్యక్తులు రహస్యాలు మీ దగ్గర దాచడం మీకోపానికి, అసంతృప్తికి కారణం అవుతుంది. భూమి, వాహన సంబంధమైన విషయాలు కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. గతంలో ఆగిపోయిన అమ్మకం వల్ల లాభం పొందుతారు. అశించిన వాటిపై అంతగా లాభాలు రావు. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి. కొన్ని ప్రమాదాలు తప్పుకొని వాస్తవాలు తెలుసు కుంటారు. దూర ప్రాంత విషయాలు అనుకూలిస్తాయి. కపటం లేని మనుషులు సాయంగా ఉంటారు. ప్రతి రోజు నాగ సంధూరం ధరించడం వలన శుభము కలుగును.

**2013 : మార్చి : –** నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. బాధ్యతల వెనుక ఉన్న క్లిష్టమైన సమస్యలు ఒక్కొక్కటిగా మీ ముందుకు వస్తాయి. నిర్వహించలేక పారిపోతారని ఇతరుల అంచనాలు తలక్రిందులు చేస్తారు. ఇష్టం లేకపోయినా, నమ్మకం లేకపోయినా కొందరిని తాత్కాలికంగా నమ్మాల్సిన స్థితి తప్పదు. ఉద్యోగంలో ఇబ్బందులు కలిగించే వర్గం మళ్ళీ పుంజుకుంటారు. మీ పలుకుబడి అన్ని విధాలుగా ఉపయోగించి ఉద్యోగపరమైన ఒత్తిళ్ళను తట్టుకుంటారు. కుటుంబ పరమైన విషయాలు నిర్లక్ష్యం చేశారని విమర్శలు వస్తాయి. విమర్శలకు భయపడరు. ఆ విమర్శలలో ఉన్న వాస్తవాలకు భయపడతారు. సరిదిద్దుకునే యత్నాలు చేస్తారు. ఆర్థికంగా బరువు బాధ్యతలు కొన్ని ఈతి బాధలు ఎదురవుతాయి. ఇతరుల సూటి, పోటి మాటలు బాధపెడతాయి. సమాధానం చెప్పడానికి తగిన సమయం దొరకదు. ప్రేమ, వివాహాది విషయాలు దుమారం అవబోతున్నాయని గ్రహిస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం చేయటం నలన శుభప్రదం. గ్రహణానికి సంబంధించ తగు జాగ్రత్తలు తీసుకోండి. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : ఏప్రిల్ : –** నిర్మాణ సంబంధమైన విషయాల్లో లోపాలు కనిపెడతారు. అధికమొత్తంలో ధనంఖర్చయినా ఎందుకు లెక్కలు చూపడంలేదో మీకు అర్థమవుతుంది. మీ వ్యక్తి గత విషయాలను ఆసరాగా తీసుకొని మీకు అన్ని విధాలుగా నష్టం తెస్తున్నారని గుర్తిస్తారు. తగిన చర్యలు తీసుకుంటారు. ఇందువల్ల కుటుంబంలో విబేధాలు వస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. వాళ్ళకు మంచి అవకాశాలు వస్తాయి. నూతన పురోగతి బాగుంటుంది. వాళ్ళకు మంచి అవకాశాలు వస్తాయి. జీవిత భాగస్వామి, స్త్రీల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. మీ నిర్ణయాలు ముక్కు సూటితనం, తెలివి తేటలు కార్యాలయం వరకే పరిమితంగా పనిచేస్తాయి. లౌకిక విషయాల్లో, కుటుంబ విషయాల్లో పద్ధతులు మార్చుకోవాలని ప్రయత్నిస్తారు. ఆచరణలో అది జరగదు. మితిమీరిన ఆత్మ విశ్వాసంతో మీ వాళ్ళుచేసే పనులను మీరే అడ్డుకుంటారు. శత్రువర్గానికి, పరోక్షంగా సాయం చేస్తారు. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి నవ గ్రహ దోషాలు నివృత్తి చేసుకోండి. ఆధ్యాత్మిక రంగంలోని వ్యక్తుల మాటల వల్ల మోస పోతారు. ఇన్సూరెన్స్ పాస్‌పోర్ట్, వీసా వంటి విషయాలు ముఖ్యమైనవిగా అవుతాయి. ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవి పూజ చేయుట వలన మంచి జరుగుతుంది.

**2013 : మే : –** సాంకేతిక కారణాల వల్ల ముఖ్యమైన విషయాలు వాయిదా పడతాయి. ఇది మీ మంచికి, అభివృద్ధికి పరోక్షంగా కారణంఅవుతుంది. మీరు ఊహించిన వ్యయం అధికం అవుతుంది. బ్యాంకు ఋణాలు సాధించుకుంటారు. ప్రయివేటు వ్యక్తుల నుండి ఆర్థిక పరమైన ఒత్తిడి రావచ్చు. మీకు రావలసిన ధనం, బిల్లులు, పెట్టుబడులు సమయానికి ఆదుకోలేని పరిస్థితి. మీరు అమితంగా ప్రేమించే వ్యక్తులు (సంతానంకూడా) కీలక సమయంలో ఆదుకుంటారు. అభివృద్ధి పథానికి మరొక మెట్టును మీరు నిర్మించుకో గలుగుతారు. అంతర్గత రాజకీయాలు, దొంగ లెక్కలు స్పష్టత లేని ప్రవర్తన గలిగిన వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తారు. మీకు సన్నిహితమైన రాజకీయ అధికార ధురంధరులు తీవ్ర నిరాశకు గురిచేస్తారు. ముఖ్యమైన డాక్యుమెంట్స్ పైన సంతకాలుచేస్తారు. సెంటిమెంట్ వస్తువులు పోయి దొరుకుతాయి. సమాచార సమన్వయం చాలా అవసరమని గుర్తిస్తారు. చిన్న విషయాలను కూడా ~~నిర్లక్ష్యం చేయవద్దు. లక్ష్మీ తామర వత్తులతో ఉపాసాధన చేయండి.~~

www.mulugu.com

**2013 : జూన్**: – రాజకీయ యత్నాలు, చర్చలు ఫలిస్తాయి. ఒకరి జీవితానికి ఆధారం కల్పించి మనశ్శాంతి పొందుతారు. పోటీ పరీక్షలలో విజయం వల్ల ఇంట్లో ఆనందం కలుగుతుంది. అమ్మకాలలో తగిన రేటు రాకపోవచ్చు. అయినా లాభాలకు ఇబ్బంది లేదు. అనుకోని ఆదాయం వచ్చే మార్గాలు అందుకు సంబంధించిన వ్యక్తులు అనుకూలం అవుతారు. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు భరించడం అలవాటు అవుతుంది. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైలు మీదఅధికార ఆమోద ముద్రలు పడతాయి. ఊహించని ఈ పరిణామం సంతోషం కలిగిస్తుంది. ఇతర భాషల పట్ల విదేశాల పట్ల ఆకర్షణ కలుగుతుంది. నలుగురూ నడిచిందే బాట మనమెందుకు నడవ లేమనే భావన కలుగుతుంది. కార్యాచరణ కోసం యోచన చేస్తారు. నాగ సింధూరం ధరించండి.

**2013 :జూలై** : – స్థాయి లేని వ్యక్తులకు సారధ్యం చేయాల్సి వస్తుంది. వాళ్ళ సలహాలు సంప్రదింపులు నిత్యం అవసరమవుతాయి. అర్జునుడు ఉత్తర కుమారునికి సారధ్యం చేసిన విధంగా పరిస్థితులు తాత్కాలికంగా మారతాయి. విలువైన వస్తు సామాగ్రి కొనుగోలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు. రాజకీయ పరంగా జరిగే మార్పులు కొంత ఊరట కలిగిస్తాయి. ఉన్నత స్థాయి వ్యక్తులు తగిన విధంగా ప్రవర్తించలేదని, సాయపడలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తారు. వర్గాలను కూడగడతారు. భూమి సంబంధిత వ్యవహారాలు కలిసి వస్తాయి. సంతాన విషయంలో నిర్ణయాలు చేయడం కష్ట తరంగా అనిపిస్తుంది. ఏది మంచో, ఏది చెడో నిర్ణయించలేరు. వాళ్ళ స్వంత అభిప్రాయాల అర్థం ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించలేరు.ఓ మంచి సలహా ఇతరుల నుండి వచ్చినది అందరికీ నచ్చుతుంది. మహాపాశుపత కంకణాన్ని ధరించండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి శుభప్రదం.

**2013 :ఆగస్టు** : – ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తారు. పొదుపుకు సంబంధించి పురోగతి సాధిస్తారు. గతంలో దాచిన ఆర్థిక పత్రాలు ఉపయోగపడతాయి. మీకు అనుకూలంగా వ్రాయబడిన దస్తా వేజులలో ముఖ్యమైన పత్రాలలో కొన్ని లోపాలను గమనిస్తారు. ఇష్టపడి కొనుగోలు చేసినా వాటిని తిరిగి మార్పు చేయాలని యోచిస్తారు. బంధుగణం, మిత్రగణం సలహాలు, పోరు విసుగు కలిగిస్తాయి. ఎవరు ఆప్తులో, ఎవరు నిజమైన హితులో తేల్చుకో లేరు. ఉద్యోగంలో పని భారం అధికమవుతుంది. రకరకాల సమస్యలు అన్నింటికీ మీరే బాధ్యత వహించాల్సిన స్థితి సంభవం . గతంలో అత్యుత్సాహంతో చేసిన కార్యక్రమాల ఫలితాలకు నేడు విచారించాల్సి వస్తుంది. మంచితనం, కార్యదక్షత, నైతిక ధర్మం ఇవన్నీ బరువుగా పరిణమిస్తాయి. సామర్థ్యాన్ని మించి పనిచేయడం తప్పని గ్రహిస్తారు. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మ వారిని అర్చించి శ్రేయస్సు పొందండి. ఇది చెప్పదగిన సూచన.

**2013 :సెప్టెంబరు** : – కుటుంబ ప్రతిష్ఠ, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జారిపోయిన అవకాశాలను తిరిగి అనుకూలం చేసుకునే యత్నాలు పట్టుదలగా చేస్తారు. చివరికి సాధిస్తారు. పోటీ పరీక్షలు విదేశీయానం, ఉద్యోగం వంటి ముఖ్యమైన విషయాలు కుటుంబానికి కలిసి వస్తాయి. మీడియాను, ప్రచారాన్ని అనుకూలంగా మార్చుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉత్సాహంగా చేస్తారు. పెద్దల బాగోగుల విషయమై కుటుంబంలో అభిప్రాయ బేధాలు వాగ్వివాదాలు సంభవం. స్త్రీల విషయంలో ఎంత దిగివచ్చినా సయోధ్య కుదరటం కష్టం. మీ వాళ్ళ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కొన్ని అవమానాలు భరించాల్సి వస్తుంది. ఈనెలలో ప్రారంభమయ్యే శుక్రమౌఢ్యమి వల్ల శత్రువర్గం బలం పుంజుకోవచ్చు. అజాగ్రత్త వల్ల మంచి అవకాశాలు జారిపోవచ్చు. లేక కొంత నష్ట పోవచ్చు. ప్రశాంత వాతావరణం కరువు కావడమే వీటికి మూలమని గ్రహిస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో వ్యాపార ప్రదేశంలో ధూపం వేయండి శుభప్రదము. గ్రహణాల వల్ల ఆటంకాలు సంభవిస్తాయి.

**2013 : అక్టోబరు** : – ప్రతి చిన్న విషయానికీ ఆలస్యం, ఆటంకాలు ఎదురవుతాయి. మీ ద్వారా ఉన్నత స్థానాలు అధిరోహించిన వాళ్ళు మీకు చేయూత నివ్వరు. అన్నిటికీ మూలం ధనమే. మీ విషయంలో ఇది అక్షరాల నిజమవుతుంది. ఆర్థిక విషయాల ప్రాతిపదికగా మీ ప్రాధాన్యతను గౌరవాన్ని మీ వాళ్ళే తగ్గిస్తారు. ఇది మీకు చాలా బాధ కలిగించే అంశము. పట్టుదలతో ప్రతీకారం చేయాలని నిర్ణయించుకుంటారు. ఆత్మీయులే శత్రువులుగా మారుతారు. వాస్తవాల కంటే చెప్పుడు మాటలు, పైపై మెరుగులు అందరినీ నమ్మిస్తాయి, ఆకర్షిస్తాయి. సమయం కొరకు వేచి యుండాలని భావిస్తారు. రహస్య చర్చలు ఫలిస్తాయి. విద్యనేర్పిన గురువు భార్గవ రాముడే శపిస్తే కర్ణుడు ఎవరికి చెప్పుకుంటాడు, ఏమని చెప్పుకుంటాడు. తనకు తాను సానుభూతి చెప్పుకొని సంభాషించుకోవడం తప్ప చేయగలిగింది లేదు కదా. ఇలాంటి వాటిని గుర్తు చేసుకోవాల్సిన స్థితి సంభవం. సిద్ధ గంధముతో శ్రీ వేంకటేశ్వర స్వామిని అర్చించండి. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, ఈ మాస ప్రతికూల పలితాలను నివృత్తి చేసుకోండి.

**2013 : నవంబరు** : – ఆరోగ్య పరంగా తీసుకునే జాగ్రత్తలు మంచి ఫలితాలనిస్తాయి. కలిసి వచ్చిన, పొదుపు చేసిన ధనాన్ని

www.mulugu.com

పెట్టుబడి రూపంలో చూసుకోవలసి ఉంటుంది. ఆస్తుల విలువ పెరుగుతుంది. ఇదే ప్రత్యక్ష పరోక్ష సంపాదన అవుతుంది. వాహనం స్వయంగా నడిపేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. ఇతరులకు వస్తువులు ఇచ్చి విరోధి అవుతారు. ఉద్యోగంలో నిందలు, ఆరోపణలు రావచ్చు. సంతాన పురోగతి బాగుంటుంది. దూర ప్రాంత విషయాలు, వార్తలు సంతోషం కలిగిస్తాయి. మీరు సుఖపడక పోయినా మీ కృషి వల్ల మీ వాళ్ళు సౌఖ్యంగా ఉంటారు. సహోదరుల మధ్య బేధాభిప్రాయాలు రావచ్చు. ఎన్ని విషయాలు ప్రతికూలంగా ఉన్నా అన్నీ ఏదో ఒక పరిష్కార మార్గానికి నోచుకుంటాయి. దొంగ స్వామీజీల వల్ల పరోక్షంగా నష్టపోతారు. వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రభుత్వ విధానాలు ఆందోళన కలిగిస్తాయి. ప్రతి రోజు అష్టమూలికా తైలంతో, లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయండి.

**2013 : డిశంబరు** :- హడావుడిగా నిర్ణయాలు చేయాల్సిన వస్తుంది. ఆర్థికంగా కొంత వెలుసుబాటు కలుగుతుంది. అప్పు చేయవలసి రావచ్చు. ఆర్థికంగా సంకట స్థితి కాదు. రావలసిన ధనం, ఇవ్వవలసిన వాళ్ళు సమయానికి అందుబాటులో ఉండవు. శుభకార్యాల విషయంలో మీ నిర్ణయాలు చర్చనీయాంశమవుతాయి. ముఖ్య ప్రయాణాలు మీకు మీరుగా వాయిదా వేస్తారు. విలువైన కొనుగోళ్ళకు సంబంధించి నిర్ణయాలు చేస్తారు. భాగస్వాముల తెలివి తక్కువ నిర్ణయాల వల్ల కొన్ని అవకాశాలు మీకు ఇష్టం లేని వారికి దక్కుతాయి. ప్రతి విషయంలోను జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకుంటారు. మీ వ్యక్తిగత రహస్యాలు కాపాడుకొనడానికి ప్రాధాన్యత ఇస్తారు. ధర వస్తుందని కొన్నింటికి అడ్వాన్సులు ఇస్తారు. నిత్యం నాగ సింధూరం ధరించడం శుభప్రదం.

www.mulugu.com